ప్రజల మాట ప్రగతి బాట

# సికింద్రాబాద్ నియోజకవర్గం

## పద్మారావుకు మద్దతుగా
## ఎన్నికల ప్రచార సిత్రాలు



పద్మారావుకు మద్దతుగా ఓట్లు అభ్యర్థిస్తున్న పద్మారావు కొడుకు రామేశ్వర్‌గౌడ్, కోడలు శిల్ప

అడ్డగుట్ట, నవంబర్ 25 : డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు డివిజన్‌లోని ఏ, సీ, డీ సెక్షన్, లోహియనగర్, ఇంద్రాలక్ష్మి నగర్ ప్రాంతాల్లో గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...కరెంట్, మంచినీటి, సాగునీటి కష్టాలను పూర్తిస్థాయిలో తీర్చిన మహానీయుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, నేతలు నక్కమధు, విజయకుమారి, సత్తయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మనోహర్, వసంత, మహ్మద్, నర్సింగ్, గౌస్ పాల్గొన్నారు.

● పద్మారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి, బీఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్, శిల్ప దంపతులు ప్రజలను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నేతలు విక్కుర్తి పోచయ్య, వెంకటేష్, విక్కుర్తి ఎల్లయ్య, లవమ్మ పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా ఇస్త్రీ చేస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్



డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌కు తమ మద్దతు తెలుపుతున్న వీరభద్ర సంఘం ప్రతినిధులు



డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముదిరాజ్ సంఘం నాయకులు

# గెలిపించండి..మరింత అభివృద్ధి చేస్తా

**బీఆర్ఎస్‌కు మద్దతు పలికిన సంఘాలతో పద్మారావుగౌడ్**

సికింద్రాబాద్,నవంబర్ 25: అన్ని వర్గాలకు చెందిన నాయకులు తమ పార్టీకి మద్దతు తెలిపేందుకు సిద్ధపడుతున్నారని డిప్యూటీ స్పీకర్,సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావుగౌడ్ అన్నారు.శనివారం రాత్రి బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని పార్సిగుట్ట సంజీవపురంలో ముదిరాజ్ సంఘం నాయకులు పద్మారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

**వీరభద్ర సంఘం ప్రతినిధుల మద్దతు**

తెలంగాణ వీరభద్ర కుల సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లూరి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పార్సిగుట్ట అధ్యక్షుడు మల్లూరి రాములు,నేతలు మహంకాళి రమేష్,మల్లూరి లింగమూర్తి,సీనియర్ సభ్యులు రావుల సోమయ్య,రావుల ఎల్లయ్య,మల్లూరి సునీల్, మహంకాళి ఉప్పలయ్య,పెద్ద ఉప్పలయ్య,నాగులు,గిరిబాబు,వెంకట్,శ్రీనివాస్, శ్రీకాంత్ తదితర సభ్యులు పద్మారావుగౌడ్‌తో టకారబస్తీలోని ఆయన నివాసంలో సమావేశమయ్యారు. అనంతరం తమ సంఘం మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా వారికి పద్మారావుగౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**మేరు కులస్తుల మద్దతు**

శ్రీనివాస్‌నగర్,పార్సిగుట్ట మేరు సంఘం అధ్యక్షుడు రామగిరికొండయ్య నేతృత్వంలో ప్రతినిధులు డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌ను కలిసి తమ మద్దతు లేఖను అందించారు.సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన లేఖను పద్మారావుగౌడ్‌కు అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్,యాదగిరి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- మొత్తం ఓటర్లు 2,56,555
- నియోజకవర్గంలో 223 పోలింగ్ కేంద్రాలు
- విధుల్లో 4279 మంది సిబ్బంది
- ప్రత్యేకంగా వలంటీర్ల సేవలు
- వృద్ధులకు ఇంటి నుంచే ఓటింగ్
- ప్రత్యేకంగా నోడల్ అధికారుల నియామకం
- ఎన్నికల బరిలో 24 మంది అభ్యర్థులు

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పర్వం మరో రెండు రోజుల్లోనే ముగియనున్నది. ఇక తరువాయి ఓటింగే.. ఈనెల 30న ఓటింగ్ జరుగనున్నది. ఈక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పూర్తి కావొచ్చాయి. ఈ మేరకు జీహెచ్ఎంసీ అధికారులు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఓటర్లను కలుసుకున్న అధికారులు వారికి స్లిప్పులను అందజేశారు. చివరి ఘట్టంగా ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారు.

– సికింద్రాబాద్, నవంబర్ 25

### ఎన్నికల విధుల్లో 4279 మంది


సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్న డివిజన్లలోని 223 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సజావుగా నిర్వహించేందుకు 4279 మంది అధికారులు, సిబ్బంది డ్యూటీ చేయనున్నారు. అంతేకాకుండా ప్రత్యేకంగా 153 మంది వలంటీర్లు ఈ ఎన్నికల్లో పాలుపంచుకోనున్నారు. అయితే, తొలిసారిగా వృద్ధులకు ఇంటి నుంచే ఓటింగ్‌కు అవకాశం కల్పించిన ఎన్నికల సంఘం వారి కోసం సికింద్రాబాద్ నియోజకవర్గంలో బూత్‌ల వారీగా ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్లను కూడా నియమించింది. ఆయా వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఈ నోడల్ ఆఫీసర్లు కీలక భూమికను పోషించనున్నారు. ఒక్కో పోలింగ్ బూత్‌లలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారితోపాటు ముగ్గురు సిబ్బంది ఎన్నికల నిర్వహణలో ఉండనున్నారు.

### ● ఓయూలో స్ట్రాంగ్ రూమ్...

సికింద్రాబాద్ నియోజకవర్గానికి జరిగే ఎన్నికల నిర్వహణ నుంచి కౌంటింగ్ కోసం ఉస్మానియా యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఈ స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎంలు చేరుకున్నాయి. ఇక్కడి నుంచే నియోజకవర్గంలో ఐదు డివిజన్లలోని పోలింగ్ బూత్‌లకు ఈవీఎంలను అధికారులు తీసుకెళ్లనున్నారు. ఈక్రమంలో ఓయూ స్ట్రాంగ్‌రూమ్ వద్ద పోలీసులు కట్టుదిట్టమైన గట్టి బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

### ఎన్నికల బరిలో 24 మంది అభ్యర్థులు

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 24 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అందులో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉండగా మిగతా అభ్యర్థులు స్వతంత్రంగా పోటీ చేస్తున్నారు.




### ● సమస్యాత్మక బూత్‌లలో సజావుగా ఓటింగ్ కోసం

నియోజకవర్గంలోని 19 కేంద్రాల్లో 68 సమస్యాత్మక బూత్‌లను అధికారులను గుర్తించారు. ఆయా కేంద్రాలలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టామని అధికారులు చెబుతున్నారు.

### సికింద్రాబాద్‌లో డివిజన్ల వారీగా ఓటర్లు

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో **2,56,555 మంది ఓటర్లు ఉన్నారు.**

| | |
|---|---|
| ● అడ్డగుట | పురుషులు 24,627, మహిళలు 25,126 |
| ● సీతాఫల్‌మండి | పురుషులు 31,971, మహిళలు 31,125 |
| ● మెట్టుగూడ | పురుషులు 19,807, మహిళలు 19,505 |
| ● బౌద్ధనగర్ | పురుషులు 20,883, మహిళలు 20,620 |
| ● తార్నాక | పురుషులు 31,856, మహిళలు 31,016 |
| ● ఇతరులు | 19 |

### అంతా సిద్ధం..



సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్‌కు అంతా సిద్ధం చేశాం. ప్రశాంతంగా పోలింగ్ జరిపేందుకు ఏర్పాట్లు కూడా పూర్తి చేశాం. ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలి. సజావుగా పోలింగ్ జరిగేందుకు సహకరించాలి. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

–ఎల్లారెడ్డి, రిటర్నింగ్ అధికారి, సికింద్రాబాద్

## కారు ఢీకొని పారిశుద్ధ్య కార్మికురాలు మృతి

బొల్లారం,నవంబర్ 25;కారు ఢీకొని పారిశుద్ధ్య కార్మికురాలు మృతి చెందిన ఘటన శనివారం తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సీఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..అల్వాల్ మచ్చబొల్లారంకు చెందిన చంద్రకళ(35) జీహెచ్ఎంసీలో కాంట్రాక్టు కార్మికురాలిగా విధులు నిర్వర్తిస్తుంది.శనివారం ఉదయం తిరుమలగిరి ఆర్టీసీ కాలనీలో విధి నిర్వహణలో ఉండగా సికింద్రాబాద్ సింధి కాలనీకి చెందిన ఆర్యన్(21)కారులో అల్వాల్‌లో ఉన్న మిత్రులు వద్దకు వెళ్లి తిరిగి వేగంగా వాహనం నడుపుకుంటూ వచ్చే క్రమంలో అదుపు తప్పి చంద్రకళను ఢీకొట్టాడు. తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది.స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**PUBLIC NOTICE**

The general public is hereby to informed that my **client Mr. Vikram Singh S/o Mr. Deep Singh Rajpurohit** is paid the advance amount to the Owner and Purchase of the **Property House bearing GHMC No. 2-4-84 & 2-4-85, on Plot No. 79, admeasuring 247.00 Sq.yards or 206.00 Sq.meters, (Consist G+1 Floor)., Situated at Nallagutta, Secundrabad, Telangana State.** With the owners **No.1. Mrs. Chepuri Swaroopa Rani** W/o Late Chepuri Radha Krishna, **No.2. Mr. Chepuri Varun Chandra** S/o Late Chepuri Radha Krishna **No.3. Mrs. Ageer Kiranmayee** D/o Late Chepuri Radha Krishna, (W/o Mr. A. Sriniva Sulu), **No.4. Mrs. Chepuri Meera** W/o Late Chepuri Shiva Kumar, **No.5. Mr. Chepuri Rakesh** S/o Late Chepuri Shiva Kumar, And **Mr. Chepuri Anantheshwar** S/o Late Chepuri Rajeshwar Rao, all R/o Hyderabad. T.S. If any person(s) having any right, interest or claim over the said property may contact the undersigned within (07) days from the date hereof with relevant documents, failing which sale deed would be executed and objections if any, received thereafter will not be entertained and deemed to have been waived.

Dt: 25/11/2023

**T.D.S. Associates**
**(C/o DHIRENDRA SINGH -Advocate)**
**MOHAMMED SHUJAUDDIN @ WASEEM,** H.NO. 5-6-3/24, MIM Building, Darrusalam, HYD., T.S.
**Ph: 9490932931, 9490467867**